ఆంధ్రజ్యోతి వ్యాసాల సంకలనం

# కొత్తపలుకు

---

వేమూరి రాధాకృష్ణ

ఎమెస్కో

# విషయ సూచిక

## రాజకీయం


| | | |
|---|---|---|
| 1. | కేసీఆర్ చెరలో తెలంగాణ | 15 |
| 2. | చిరు పార్టీ – మెగా సమస్యలు | 20 |
| 3. | వైఎస్ చెలగాటం, బాబు ఇరకాటం | 25 |
| 4. | వైఎస్ బ్రాండ్ ప్రచారం | 30 |
| 5. | జగన్ స్వయంకృతం? | 36 |
| 6. | నిరీక్షణ ముగిసినా తొలగని ఉత్కంఠ | 41 |
| 7. | కేసీఆర్‌ను అధిగమించిన ఉద్యమం | 47 |
| 8. | పరిణతి లోపంతోనే ఈ ప్రమాదం | 53 |
| 9. | కథ మళ్లీ మొదటికి! | 59 |
| 10. | లెక్కల చిక్కుల్లో తెలంగాణం | 64 |
| 11. | పతనానికి పరాకాష్ఠ! | 69 |
| 12. | మేలుకో... నాయకా! | 74 |
| 13. | దటీజ్ హైకమాండ్! | 79 |
| 14. | గురివింద సుభాషితాలు | 85 |
| 15. | అనాథ ఆంధ్రప్రదేశ్ | 91 |
| 16. | తవ్వుకున్న గోతిలో జగన్ | 96 |
| 17. | బాబు మారితేనే పార్టీకి భరోసా | 102 |
| 18. | తోటకూర నాడే... | 109 |
| 19. | మిడిసిపాటుకు మూల్యం | 115 |
| 20. | వంచన నామ వత్సరం | 121 |
| 21. | ఒంటి కాయ.. శొంఠి కొమ్ము! | 128 |
| 22. | జగన్, జనం క్విడ్ ప్రో కో | 137 |
| 23. | ‘దేశం’ క్లిష్ట పరిస్థితుల్లో ఉంది | 144 |
| 24. | దొందూ దొందే! | 152 |
| 25. | ఏమిటి మీ విశ్వసనీయత? | 160 |
| 26. | వీళ్లా ఎన్.టి.ఆర్. వారసులు? | 168 |
| 27. | ... ఒక్కరికి తప్పు! | 176 |

| | | |
|---|---|---|
| 29. | తెలుగుదేశం... నాడు నేడు! | 185 |
| 29. | ఓట్లు – సీట్లు – ఒక ప్యాకేజీ! | 194 |
| 30. | మార్పు తెచ్చే తీర్పు! | 202 |
| 31. | కుమ్మక్కులు, కుయుక్తులు, కుతంత్రాలు | 211 |
| 32. | విభజన ముంగిట వింత రాజకీయాలు | 220 |
| 33. | నేతలు... మన తలరాతలు! | 229 |
| 34. | తాకట్టులో తెలుగుదేశం! | 237 |
| 35. | రాజకీయ మహాపతనం | 245 |
| 36. | ఓటరు నేర్పిన గుణపాఠం | 253 |
| 37. | మోదీ శకం! | 262 |
| 38. | ఇంకెందుకీ విద్వేషాలు? | 271 |
| 39. | మాఫీ నేతలకు మంచి గుణపాఠం | 280 |
| 40. | అధికార పార్టీల 'ఆకర్ష్' తంత్రం | 289 |
| 41. | కలబడి కాదు... కలివిడి మేలు | 298 |
| 42. | విద్వేషం చాలించి వివేకం చూపాలి! | 306 |
| 43. | సీన్ రిపీట్! | 314 |
| 44. | సర్వం సింగపూర్! | 322 |
| 45. | నేల విడిచి సాములొద్దు! | 330 |
| 46. | పాలకులకు కాదు.. ప్రజలకే మా సలాం! | 339 |
| 47. | ఏది కుట్ర? ఏది వాస్తవం? | 348 |
| 48. | మారితేనే ముందుకు! | 357 |
| 49. | మహానుభావులేం చేశారు పాపం? | 366 |
| 50. | 'కొత్త మురిపెం' ముగిసింది! | 375 |
| 51. | 2014 : ముగ్గురు కలల బేహారులు | 383 |
| 52. | మనుషులు చేస్తున్న దేవుళ్లు! | 391 |
| 53. | మీరు పులు కడిగిన ముత్యాలా? | 398 |
| 54. | 'సామాన్యుడు' నేర్పిన పాఠం | 405 |
| 55. | గిదేంది 'మహాత్మా'? | 412 |
| 56. | నిలువునా ముంచేసి.. దీర్ఘాలా? | 419 |

**సమాజం 427**


| | | |
|---|---|---|
| 57. | వ్యాపార రాజకీయం | 429 |
| 58. | నిజంగా ఒదిగి ఉంటారా? | 434 |
| 59. | ఇది సామాజిక వేదన | 439 |
| 60. | 'మేధావుల' పెడ ధోరణి! | 444 |
| 61. | తిలాపాపం తలాపిడికెడు | 449 |
| 62. | పిల్లలూ... ఆలోచించండి! | 455 |
| 63. | ఈ పతనం ఏ ప్రస్థానానికి? | 460 |
| 64. | ప్రైవేటుపై ఎందుకీ మోజు? | 465 |
| 65. | ఈ 'ఏడుపు' ఎంత కాలం? | 470 |
| 66. | దారి తప్పిన న్యాయ-వాదం | 476 |
| 67. | ఏ విలువలకీ ప్రస్థానం? | 481 |
| 68. | మేధావులు ముందుకు రావాలి | 486 |
| 69. | ఇవేం తీర్పులు? | 492 |
| 70. | ఈ జాతి గుణ'పాఠం' నేర్వాలి | 498 |
| 71. | పాముకు పాలు పోస్తే.. | 503 |
| 72. | మనుషులు చేసిన దేవుళ్లు | 509 |
| 73. | చట్టాలు కాదు.. మార్పు ముఖ్యం! | 515 |
| 74. | నేతి బీర నేతలు! | 521 |
| 75. | వంచనా శిల్పం | 527 |
| 76. | రూల్స్ మరిచిన ఐఏఎస్ బిజినెస్ | 535 |
| 77. | అంబేద్కర్ అందరి వాడు కాదా? | 543 |
| 78. | జడ్జీలూ... జవాబుదారీ! | 551 |
| 79. | మీరు గౌరవించండి... మిమ్మల్ని గౌరవిస్తారు! | 559 |
| 80. | సిగ్గుపడ్డ తులసి మొక్క! | 567 |
| 81. | న్యాయ.. స్థానం ఎక్కడ? | 574 |
| 82. | ప్రజాస్వామ్యమా నీ పయనమెటు? | 582 |
| 83. | అంతా నయ వంచన | 591 |
| 84. | నిగ్గదీసి అడుగు... | 599 |
| 85. | నైతిక సంస్కరణలే నేటి అవసరం | 607 |

86. దేశమేగతి బాగుపడునోయ్? 615
87. విభజనకు ప్రజలు సిద్ధం కావాలి! 623
88. హక్కులపై ఎక్కుపెట్టండి 632
89. తెలుగు జాతి వెలగాలి! 641
90. పెద్ద మనుషులేరీ? 652
91. రూపాయే కాదు, సర్వం పతనం 661
92. ఆవేశమే పవనిజం! 670
93. అవినీతి రోగానికి ప్రక్షాళనే మందు! 679
94. మారాల్సింది మనం! 687
95. ఏరీ నాటి ఉద్దండులు? 695
96. సూర్యారావు మాస్టారు చెప్పిన పాఠం! 703

**వ్యక్తికాదు శక్తి**

97. మూగవోయిన సాహసిక స్వరం 713
98. అరుదైన మనిషి! 718
99. నీతి శిఖరం కూలింది 723
100. జయశంకర్ మార్గం.. 'తెలంగాణ'కు ఆదర్శం 729

**మీడియా**

101. 'జ్యోతి'కి మసి పూయగలరా! 737
102. మీడియాకు ఆత్మ శోధన అవసరం 742
103. నెయ్యం నెరిపిన మీడియా దయ్యం ఎందుకైంది?! 747
104. తప్పు చేసి తప్పుడు రాతలు 752
105. నిజం మా నైజం 758
106. ఏది పత్రిక... ఏది స్వేచ్ఛ! 764
107. రొచ్చు నేతలు.. రోత కూతలు 771
108. నోరుందని... 776
109. అదరం.. బెదరం! 783
110. మీడియాను మీ గడీలో కట్టలేరు! 792

*ఇప్పుడు తెలంగాణవాదం అనేది తెలంగాణ ప్రజల కోసం కాకుండా, 'కేసీఆర్ చేత, కేసీఆర్ వలన, కేసీఆర్ కోసం'గా మారింది. ఆయన పుణ్యాన ఇప్పుడు తెలంగాణ వాదమనేది ప్రజల ఆకాంక్షగా కాకుండా ఓట్లు – సీట్ల లెక్కగా, రాజకీయ పార్టీల మధ్య బేరసారాల వస్తువుగా మారింది.*

# కేసీఆర్ చెరలో తెలంగాణ

**తె**లంగాణ రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఎంతో తెలివైనవారు. మంచి భాషతో, తెలంగాణ మాండలికం నిండిన యాసతో జనాన్ని ముగ్ధుల్ని చేయగల మాటల మాంత్రికుడు. రాజకీయ వ్యూహరచనాధురంధరుడు. ఎన్నిసార్లు దెబ్బతిన్నా, సహజసిద్ధమైన నేర్పరితనంతో మళ్లీ లేచి నిలబడగలిగిన సమర్థుడు, అదృష్టవంతుడు. అందువల్లే తెలంగాణవాదాన్ని కేసీఆర్ గతంలో ఎవరికీ సాధ్యం కాని రీతిలో, ఇంతలా ఇంత సుదీర్ఘకాలం ఒడిసిపట్టగలిగారు. అయితే అన్ని రోజులూ మనవి కావన్నట్టు రాజకీయాల్లోనూ అదృష్టం ఎప్పుడూ ఏకపక్షంగా ఉండదు. గడుసరి రాజకీయాలు కాలం కలసి వచ్చినపుడు బాగానే ఉంటాయి. తమకు ఎదురే లేదన్న భ్రమను కలిగిస్తాయి. కానీ వికటిస్తే అవి దీర్ఘకాలంలో చేసే నష్టం అంతా ఇంతా కాదు. గడుసరితనంతో వ్యవహరించే నాయకుడే కాదు; అతను చేపట్టిన ఎజెండా, ఆశ్రయించిన నేతలు, అవతరించిన పార్టీ అన్నీ ఇబ్బందుల్లో పడతాయి. ప్రస్తుతం కేసీఆర్, ఆయన చేపట్టిన తెలంగాణవాదం పరిస్థితి ఇదే.

అతి సంక్లిష్టమైన అన్ని అంశాలతో ఏకకాలంలో గేమ్ ఆడడం కేసీఆర్‌కు మాత్రమే సాధ్యమైన జాదూ! ఆయన ఎంత సమర్థుడంటే తెలంగాణవాదంతో, మిత్రపక్షాలతో, మీడియాతో ఒకే సమయంలో ఆటాడగలరు. అందునా... ఒకదానితో మరొకదానికి ముడిపెట్టి... తన ప్రయోజనాలు సాధించుకోగలరు. తెలంగాణ వాదాన్ని ఓట్లుగా చూపించి, మీడియాలో వార్తలు/లీకులు రాయించి, మిత్రపక్షాలతో బేరాలు జరపడం ఆయనకు మాత్రమే చేతనైన కళ. తెలంగాణవాదం విషయంలో ఒకప్పుడు చంద్రబాబు అందరితో ఆడుకున్నారు. ఇక కేసీఆర్‌తో ముఖ్యమంత్రి వైఎస్ ఒక ఆటాడుకుంటే,